రాజస్థాన్‌లో రిక్రూటింగ్ ప్రచారం—ఈమధ్య జయపూర్ సెక్రూ పార్క్‌లో భారత సైన్యంలో ప్రజలు చేరవలసిన అవసరాన్ని వెల్లడించే నిమిత్తం ఒక సైనికసంబంధ ప్రదర్శనాన్ని ఏర్పాటుచేశారు దీనిని చూడటానికి సర్వసేనాని జనరల్ కరియప్ప, రాజస్థాన్ రాజప్రముఖ్, మరియు బీహార్ మహారాజు మొదలైనవారు వచ్చారు

హైదరాబాదు ఎన్నికలు తక్షణమే జరిగిపోవలెను

డాక్టర్ తారకనాథ్‌దాస్

ప్రపంచ ఆహారకరిస్థితి, వివిధ రాజకీయములు, ఆర్థికసమస్యలు, వ్యాపారపరిశ్రమయు ఒక ఒలహీనతగా భారతదేశపు పడ నాశేంచియున్నవని ప్రతిభారతునికి తెలియును కాని భారత రాజనాయకుల ప్రవర్తనవలననూ, దేశ భజన బ్రిటిష్‌వారవలంబించినవిధాన ఫలితము, పాకిస్థాన్‌తో భారతదేశమున కేర్పడిన సంబంధములూక విషమతరస్థితిలోపడి యున్నవని ఎల్లరకునూ తెలియునో లేదో! కమ్యూనిస్టు ఇతరములైనట్టి సహాయముల ద్వారా పాకిస్థాన్‌ను మంచిచేసుకొను యత్నములు నిష్ప్రయోజనకరము గని భారతదేశమునకు హానికరమైన పనులనే పాకిస్థాన్ అనుసరించున్నది.

భారత భజనఫలితముగా అధికాహార ఉత్పత్తిచేయుసింధు, పంజాబు ప్రాంతము పాకిస్థాన్‌కు దక్కినవి తన అదనపు ఆహారమును పాకిస్థాన్ భారత దేశమునకు దిగుమతిచేయుటలేదు - సైనిక పారిశ్రామిక పరిమాణమును అధికము చేయుటకైనటకై బియ్యము గోధుమ ఇతర దేశములకు కొనుమతి చేయుచున్నది. భారతదేశ ప్రాంతములో ఎక్కువ అయిన పారిశ్రామిక వస్తువులను ఇకనా త్పూర్వము ప్రస్తుతపాకిస్థాన్ ప్రదేశము లంపయోగించుచుండెడివి— ఆవస్తువులను, ఇతర దేశములనుండి దిగుమతి చేసుకొనుచు, ఆహారమును భారతదేశమునకు పంపకుండుటలో పాకిస్థాన్ ప్రయోజనమొక్కటే అది, భారత ప్రజానీకానికి లంఖణములు చేయించుట ఇదే సమయములో బర్మాలో కల్లోలము అధికమగుటచే, బర్మా బియ్యము మనకు లభించలేదు—పాకిస్థాన్ భారత వ్యతిరేకతను వలంబించినది విభజన ఫలితముగా, భారతదేశమునకు పాకిస్థాన్‌తో పోరాము మెల్లిమెల్లిగా— ఖచ్చితముగా మైపోవుచున్నది.

భారత ఆర్థికశాస్త్రవేత్తలు, పారిశ్రామికులు ఎన్నో ముచ్చటలైనను చెప్పనీ—ముందు ముందు పెద్ద ఆభివృద్ధి వస్తున్నదని ఎంతచెప్పినప్పటికిని, మనకు పారిశ్రామికులకు లాభములపైగల మమకారము ప్రజాక్షేమముపై లేదు—పైగా పారిశ్రామిక, వ్యాపారములు సరియైనగాదులపై పునర్నిర్మింప బడవలసినవి అసలు మనకు రెండేండ్లనాడు పారిశ్రామికశక్తి నేడులేదు. ఈ స్థితిలో అశాంతికి దోహదము నిచ్చు జాతీయవాదులు భారతదేశ రక్షకీయవాదులు ప్రతిపక్షరాజకీయము శక్తివంతములనగో అను ఆందోళన కలిగి, అధికారమును సుస్థిరము చేసికొనుటకై యత్నములో నిమగ్నులయిపోయి, ప్రజలను విస్మరించినారు అసంతృప్తి, అంతకి గల హేతువులను నిర్మూలించుటకు బదులు, అశాంతిని అణచుటకు— కేంద్ర ప్రభుత్వము దేశములోని అశాంతిని సమర్థవంతముగా నిలద్రొక్కుటకై పూనుకొనిరి సైన్యాన్ని కార్యక్రమములద్వారా, అవి నీతిని నిర్మూలనము, ఆశ్రిత పక్షపాతమును, పరిపాలనలోపములను తొలగింపనంత కాలము అంతి పోదు

1947 సంవత్సరాంతములో పాకిస్థాన్, హైదరాబాదు, భారత దేశములోని విశాల ఆంధ్రరాజ్య (పాక్-ఇస్లాం) వాదులు, ఇంతకు ముందు ముస్లింలీగ్‌లోవుండి తరి భారతదేశమునకు విశ్వాసపాత్రుల చెప్పకొన నారంభించిరి]ఇతరదేశములలో విశాల ఇస్లాంవాదుల యొక్క ఒక ముఖ్యమైన ప్రోత్సాహముతో, తన దేశములో కల్లోలమును వ్యాప్తి సమకట్టిరి ఈ సంగతి నిడ్నీ కాకేసులో స్పష్టముగా తేలిపోయినది పాకిస్థాన్ అధికారులు, కొందరు హైదరాబాదు అధికారులు, సైజాం సైనికపతి జనరల్ ఎల్ - ఎడ్రూస్ కొందరు బ్రిటిష్ అధికారులు, పెషావర్ గవర్నరు ఈ సిడ్నీ కాటన్ కేసులో లభించిన సాక్ష్యమును పరిశీలించినవారికి తెలియదు—భారత వ్యతిరేక కుట్రలో ముఖ్య సభ్యులని తేలిపోయినది కాశ్మీరుపై దండయాత్ర ఈ కుట్రలో నొకటిగా ఎల్ - ఎడ్రూస్, కగాచీ లందలలో గల పాకిస్థాన్ అధికారులకు కొటన్‌కు ఎట్లు సంధానము చేసెనో కేసులో బయట పడినది భారత రక్షణ భగ్నము చేయుటకై, హైదరాబాదు ధనముతో విమానములు కొనబడి అవి కరాచీ మీదుగా హైదరాబాదు చేరుచుండెడివి

కాని ఈ విషమస్థితిలో భారత సైన్యము ప్రదర్శించిన శక్తి ఉత్సాహములు, పాకిస్థాన్ వెనుకంజ వేయక తప్పనట్లు హైదరాబాదులో కల్లోలమును రేపుచుంటు, తూర్పు పాకిస్థాన్‌నుంచి భారతదేశముపై దాడిచేయుట, భారత దళములచే తిరుగుబాటు అణచియుంచుట— పాకిస్థాన్ పంపిన కుట్రలో భాగములు సర్దార్ పటేల్ యొక్క కృషిఫలితముగా భారతసేనలు హైదరాబాదు కుట్ర అణచివేసినవి హైదరాబాదులో, కాశ్మీర్‌లోను సంభవించిన అపజయము లను, పాకిస్థాన్‌లోనున్న లండన్‌లోనున్న కుట్రదారులు కేవలము తాత్కాలిక ఆతిరోగమనము గనే భావించిరి—రాబోవు శీతాకాలములో తమ కుట్రను ప్రత్యక్షముగా ప్రారంభించుటకై తమ సైనికశక్తి నభివృద్ధి చేసికొనుచున్నారు

పాకిస్థాన్‌కు అనుకూలముగా ప్రపంచ సానుభూతిని పొందుటకు, భారతదేశ గౌరవమును దిగదీయుటకు, బ్రిటిష్, అమెరికన్ అరబ్ ప్రతినిధులద్వారా మృతతుల్యమైన హైదరాబాదు కేసును ఐక్యరాజ్యసమితి ముందు తిరుగదోడిరి భారత వ్యతిరేక ప్రచారమునకై, ఈ హైదరాబాదుకేసు సజీవముగా నుంచబడినది ఈ మధ్యవరుసగా యూదుపారములు, అమెరికాలోని పెద్ద వార్తాపత్రికయైన "న్యూయార్కు టైమ్సు', ఇతర సమస్యలనేకములను కాదని, కేవలము హైదరాబాదు సమస్యపై సంపాదకీయముల ద్వారా, సంపాదకలేఖలద్వారా, బోలెడు ప్రచురించుట చూడవలసినంతగా నున్నది కాని భారతీయులకి హైదరాబాదు సమస్య మృతసమస్యగా నున్నది

హైదరాబాదు సమస్యను పరిష్కరించుట కొక్కటే పద్ధతి యున్నది వెంటనే ఎన్నికలను జరుపుట ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పుట ఈ పని 15 ఆగస్టు 1949 లోగా జరగుననియే ఆశింతము హైదరాబాదు ప్రథమ శాసనసభ కర్తవ్యము, హైదరాబాదును భారతదేశములోని భాగముగా ప్రకటించుట, నైజాం నిరంకుశత్వ మంతమయినదని ప్రకటించుట- అని ఆశింతము

క్రిందటి మే నెలలో, బ్రిటిష్ అమెరికన్ న్యాయవాదుల సలహాలపై, పాకిస్థాన్‌మంత్రి జఫ్రుల్లాఖాన్, హైద్రాబాదుకు స్వతంత్రదేశ ప్రతిపత్తి నిచ్చుటకు తంటాలుపడెను సెక్యూరిటీకౌన్సిల్ వాదనల నన్నింటినిని, పాకిస్థాన్‌కుగాని హైదరాబాదుకుగాని అనుకూలముగ నిర్ణయము సేమియుచేయక యూరకుండెను కాని హైదరాబాదు కేసుమాత్రముతుడిచిపెట్టుకొనిపోలేదు రాబోవు ఐక్యరాజ్యసమితి సమావేశములో, మనశత్రువులు ఈ కేసును పునరుద్ధరింతురు అందువలన వెంటనే హైదరాబాదులో ఎన్నికలను జరిపి హైదరాబాదుకు సంబంధించిన కుట్రలను తలఎత్తకుండగాజేసి, హైదరాబాదు ప్రజల క్షేమమునకు తద్వారా భారతప్రజాక్షేమసాధనకు పూనుకొనుట హితకరము సైబాగు మంచి చేసుకొనవలెననిగాని, మరి ఏ ఇతర తలంపుతోనైనాగాని లాంగు బాటు చూచినచో, ఆఒలహీనతను శత్రువులు తమ కనుకూలముగా నుపయోగించుకొనెదరు నైజాంయెడ కనికరముచూపినచో, కాశ్మీరులోనూ అట్లే చేయవలసి యుండును— ఇదే విధముగా భారతదేశములోని "పెత్తనదార్ల" యెడ కూడా చూపవలసి యుండును అందువలన హైదరాబాదు సమస్య ఇప్పటికిప్పుడే క్షుణ్ణముగా పరిష్కరింపబడవలెనని ప్రజలు గట్టిగా కోరవలెను భారత ప్రజలు ఈవిషయములో, తమతమ రాజకీయవిభేదములను మరచి, ప్రభుత్వముతో సహకరింపవలెను

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ, ఐక్యరాజ్యపు మధ్యవర్తిత్వములు—అన్నియు మహాత్మాగాంధి జోక్య ఫలితముగా భారత ప్రభుత్వమునుండి లభించిన ఏడు కోట్ల రూపాయలతోను, బ్రిటిష్ — అరబ్ — పాకిస్థాన్ కుట్ర ఫలితముగా హైదరాబాదునుండి లభించిన ఇరువదికోట్ల రూపాయలతోను పాకిస్థాన్ విమానసామగ్రిని, ఆయుధములను సేకరించి, బ్రిటిషు, పోలిష్ నిపుణులచే విమాన సైనికశిక్షణ ఇప్పించుకొన్నట్లున్నది ఈ మధ్యనే లాంకాస్టర్ బాంబర్లను, టాంకులను తెప్పించుకొనినది ట్రాన్స్-జార్డన్‌లో గ్లబ్ పాషా సైన్యములకు వలెనే, పాకిస్థాన్ సైన్యమును తయారుచేయుటకు బ్రిటిషు సైనికనాయకులు తోడ్పడుచున్నారు కాశ్మీరును పాకిస్థాన్‌కు ఇవ్వకున్నచో—అధమము పంచి ఇవ్వకున్నచో—యుద్ధము ఏదినోయొక సాకుపై పొగుసు ఇంతపని, రాబోవు శీతాకాలములో సాధ్యము

అయినచో, భారతప్రభుత్వ విధానమిదివిషమస్థితిలో నెట్లుండవలెను? కాశ్మీర్ సమస్యయొక్క పరిష్కారముపై భారత భవిష్యత్తు ఆధారపడియున్నదని మరువరాదు కాశ్మీర్ భారతదేశములో అంతర్భాగము పాకిస్థాను ఎంత పెనుగులాడినను, కాశ్మీరములో నొక్కభాగమును కూడా పోనివ్వరాదు

భారత ప్రభుత్వము క్రింద లేనట్టి ఏ వ్యవస్థకు కూడా— ఐక్యరాజ్యసమితి గానైనను సరియే— నిష్కర్షలు జరుపు అధికారము నివ్వరాదు

మరి, భారత ప్రభుత్వము కాశ్మీరములో బహుజనాభిప్రాయమును ఎన్నికద్వారా తెలిసికొన నిశ్చయించినది కదా అనవచ్చును కావచ్చును భారత ప్రభుత్వము తన నిశ్చయమును మార్చుకొనవచ్చును ఇజ్రేల్‌ను గుర్తించు విషయములో బ్రిటిషు, అమెరికను ప్రభుత్వములు తమ పూర్వనిర్ణయములను మార్చుకొనలేదా? జనాభిప్రాయమును తేల్చుకొనుటకై భారతసేనలు కాశ్మీరమును వదలి రారాదు పాకిస్థాన్ సేనలనే తొలగింపవలెను కాశ్మీరముపై పాకిస్థాన్ విధానము శాంతిని భంగపరచునట్టిది తద్వారా ప్రపంచశాంతి భగ్నమగును శాంతి వ్యతిరేకతకు పాకిస్థాన్‌దే బాధ్యత

భారత విదేశాంగవిధానమెట్టిది? ఈ మధ్య శ్రీమతి విజయలక్ష్మి న్యూయార్కులో ఒక అల్పాహార విందులో ప్రసంగించుచూ "భారతదేశము తటస్థరాజ్యము" అనెను కాని సెక్రూ పండితునకు, శ్రీమతి విజయలక్ష్మికి బాగుగా తెలియును—భారతప్రభుత్వము తటస్థముగా నుండుటలేదు—తటస్థవిధానము ననుసరించుటలేదు భారతదేశము, "విశాల ముస్లిం రాజ్య" వాదుల అడుగుజాడలలోనే పోవుచున్నది ఈ పోకడ చాలా అపాయకరమైనది భారతదేశము నుస్వతంత్ర విదేశాంగ విధానము ననుసరింపవలెనని భారత ప్రజలు కోరవలెను

పాకిస్థాన్‌ను, పాకిస్థాన్ మిత్రులను తృప్తిపరచుటను మానివేసి భారతదేశము ముందుగా ఇజ్రేల్‌ను గుర్తింపవలెను ఇజ్రేల్‌కు, సుభాసుబాబు శిష్యుడైన ఒక బెంగాలీ సైనికాధికారిని, రాయబారిగా పంపవలెను ఈ రాయబారికి సైనిక సహాయకునిగా, కాశ్మీర్, హైదరాబాదు విషయ పరిజ్ఞానానుభవములు గల సిక్కును నియమింపవలెను వర్తక వ్యాపార జ్ఞానముగల ఒక సింధు దేశభక్తుని, వర్తక వ్యాపార సహాయకునిగా నియోగింపవలెను ఈ వర్తక, వ్యాపారసైనిక, రాజదౌత్యములను నెరవేర్చ నియమితులైనవారు దేశ విభజనను వ్యతిరేకించిన వారుగను పాకిస్థాన్‌లో చేరిన ప్రాంతముల నుండి వచ్చిన వారుగను ఉండవలెను

నేడు దేశములోని, విదేశాంగమైన విధాన కార్య క్రమములను పూర్తిగా మార్చివేసి, కొత్త పద్ధతులలో నడిపించు సంస్థ కావలెను దేశీయ రక్షణలో ప్రభుత్వములో పూర్తిగా సహకరించుటకు తగిన స్థితిలో ప్రతి భారతీయుడు సంసిద్ధముగా నుండవలెను ఇంకొకరిని మంచిచేసుకొనుటకు, తృప్తి పరచుటకు ప్రయత్నించుట ద్వారా శాంతి భద్రతలు చేకూరవు [జులై మోడరన్ రివ్యూనుంచి]

1472 సంవత్సరాల క్రిందట జరిగిన కథ యిది మీరు భూగోళ శాస్త్రంలో జపాను దేశాన్ని గూర్చి చదివే వుంటారు ఆదేశంలో నిజంగా జరిగిన కథ యిది

ఇప్పటిలాగే అప్పుడు కూడా వసంత కాలం చాలా హాయిగా వుండేది తెల్లటి మబ్బులు సోమరిగా ఆకాశంలో షికార్లు చేసేవి బుల్బుల్ పిట్టలు జిలిబిలిగా పాటలు పాడుతూ కొత్త పెళ్లి కూతుళ్ల మనస్సులను నానా అల్లరీ పెట్టేవి అంతా యిప్పటి మాదిరే కాని ఈ కథ ఈ రోజుల్లో జరిగిందీ అంటే మీలాంటి చిన్న పిల్లలు కూడా నమ్మరు అందుకనే ఆరోజుల్లో జరిగినట్టు చెబుతున్నాను

ఉరాషిమాతారో అతని పేరు చేపలు పట్టుకునే పల్లె వాళ్ల కుర్రాడు అందరు జపాను వాళ్లలాగా కాక, చాలా పొడగరి రెండు యిరుపక్కమీద్దలన ఒకే సారి తుంపులు తుంపులు చెయ్యగలిగి నంతటి బలశాలి "అతడు నన్ను పెళ్లి చేసుకుంటే ఎంత బావుండును ' అని ఆ వూళ్లో అనుకోని ఆడపిల్ల లేదుట అతనొక రోజున చేపలు పట్టడానికి పడవ మీద సముద్రంలో వెళ్లాడు ఎంత సేపు వలవేసినా ఒక్క చేప ఐనా దొరకలేదు చివ్వరికొక సముద్రపు తాబేలు వలలో పడింది కాని సముద్రపు తాబేలు సముద్రుడికి ఇష్ట దేవత దానిని చంపితే సముద్రుడికి కోపం వస్తుంది అందుచేత ఉరాషిమా ఆతాబేలును మళ్ళీ వదలివేశాడు తరవాత వలలో ఏమీ పడనేలేదు విసుగెత్తిపోయాడు అది వసంత కాలం కదూ, వెచ్చగా నత్తగా ఉన్నది ఆరోజు నీటి మధ్య, అలలమీద, పడవలోనే ఉరాషిమా నిద్రపోయాడు ఎంతసేపు నిద్రపోయాడో అతనికే తెలియదు

అతను నిద్రపోతుండగా, అతని నిద్రలో నించి పుట్టిన కలలాగా సముద్రంలోనించి ఒక అద్భుతమైన నాగకన్య బయటకు వచ్చింది అలలమీద ఊయ్యాల లూగుతూ అతన్ని సమీపించి లేపింది ఉరాషిమా ఉలిక్కిపడి లేచాడు

"భయపడకు నేను సముద్రుడి కూతురిని నువ్వు ఇందాక మా యిష్టదైవమైన తాబేలును దయతో వదలివేశావు నీ దగ్గరికి మాతండ్రి నన్ను పంపించాడు రా పోదాం మారాజ్యానికి అక్కడ వసంతం ఇంతకంటే బావుంటుంది దానికి చావు లేదు నేను నీ భార్య నాతాను అక్కడ హాయిగా జీవించుదాం రా"

వీణ మెట్లమీద మెల్లగా మీటితే ఎంత ఎంత తియ్యటిశబ్దాలు వస్తాయో అల్లా పలికింది ఆ నాగకన్య ఆమె పెదవులమీద చిరునవ్వు అలలుగావచ్చి ఉరాషిమాను ముంచివేశాయి ఆమె అందాన్ని చూసి అతడు మూర్ఛపోయి నట్టయ్యాడు ఆమె నతడు ప్రేమించాడు

నాగకన్యతో ఉరాషిమా బయలుదేరాడు సముద్రుడు అతన్ని ప్రేమతో ఆహ్వానించాడు నాగప్రజలందరూ అతడికిజోహార్లుచేశారు రత్నాలు పొదిగిన బంగారు మేడలో ఒక కుభలగ్నాన ఉరాషిమాకూ, సముద్రుడి కూతురికి పెళ్ళిజరిగింది

సముద్రరాజ్యం భూలోకం కంటే ఎన్నోరెట్లు బాగున్నది అక్కడ ఎప్పుడూ వసంతమే ఆలాంటి నిత్యవసంతంలో ఉరాషిమా మూడేళ్లు సుఖంగా జీవించాడు

కాని అతని సుఖంలో ఒకమూలకొంత దుఃఖందాగి, అతనిగుండెను ముల్లువలె గుచ్చుతున్నది అతనికి తల్లిదండ్రులున్నారు వాళ్లువృద్ధులు వాళ్లకు ఉరాషిమా అన్నం తెచ్చిపెడితేనే తిండి ఇతను పక్కన ఉంటేనే వాళ్లకు ఆనందం వాళ్లను తలుచుకుని అతనెప్పుడూ దిగులు పడుతుండేవాడు ఒకరోజున నాగకన్య అతని నడిగింది, "ఎందుకిల్లా దిగులుగా వుంటావు" అని

అతడు తన తల్లిదండ్రులను గూర్చి ఆమెకు చెప్పాడు ఒక్కరోజు సెలవిస్తే, వెళ్ళిచూసి, వాళ్లకు కొంత డబ్బుఇచ్చి తిరిగి వస్తానన్నాడు అతని ప్రార్థనవిని ఆమె కన్నీళ్లతో యిల్లా అన్నది

"నీమాటతోనిచెయ్యలేను నువ్వువెళ్లు కాని నిన్నుమళ్ళీ చూడలేనేమో అని నాలో ఏదో భయం కలుగుతున్నది నీకు ఒక బంగారు బరిణెనిస్తాను అది నిన్ను మళ్ళీనాదగ్గరికి తీసుకువస్తుంది నాకొక్క వాగ్దానం చెయ్యాలి నువ్వు దాన్ని తెరవకూడదు ఎంత కోరిక కలిగినా సరే నువ్వు తెరవకూడదు తెరిస్తే అందులోనిమహత్తు ఎగిరిపోతుంది, నువ్విక ఎప్పటికీ నాదగ్గరికి రాలేవు"

బరిణెను తెరవనని ఉరాషిమా మాడు సార్లు ప్రమాణంచేసి చేతిలో ఒట్టుపెట్టాడు అతనిని నాగకన్య సముద్రపు పైభాగం వరకూ సాగనంపింది

అతను తన వూరికి తిరిగి వచ్చాడు అది అతని వూరేనా? ఊరిబయట మర్రిచెట్లేవీ? జలజలపారే ఏల్లకాలవ ఏదీ? మూడేళ్లకింతటి ఆ మేడ లేవీ? అసలు తన యిల్లెక్కడ? కంగారు పడ్డాడు ఉరాషిమా పొరపాటున యింటో వూరు వచ్చానను కున్నాడు కాని అతనికి దూరాన కనబడేదేవాలయం గుర్తే దగ్గరికి వెళ్లాడు ఆలయం పాడై, కొన్ని గోడలు పడిపోయాయి కాని దేవాలయం అదే అతనికి ఆ గోపురం బాగా గుర్తు

అతన్ని చూసి జనమంతా చింతగా చూశారు ఆ జనాన్ని అతనెప్పుడూ ఎరగడు వాళ్ళ మొహాలు కొత్తగా, తమాషాగా వున్నాయి వాళు బట్టలు కట్టుకొనే విధంకూడా కొత్తగా వున్నది

ఇంతలోకే ఆలయంలోనించి ఒక ముసలి పూజారి వచ్చాడు అతడి వద్దకు ఉరాషిమా వెళ్లి, తన తండ్రిపేరుచెప్పి, అతని యిల్లెక్కడ అని అడిగాడు పూజారి ఆశ్చర్యపోయాడు

"ఉరాషిమా తారో!! అతని సంగతి నీకు తెలియదా? ఏవూరు నీది? ఉరాషిమాతారో కథ ఎరగనివాళ్లు జపానులో లేరు అతను 4 వందల ఏళ్ళ క్రిందట యీవూరు విడిచి వెళ్లిపోయాడు అతని పడవ సముద్రంలో మునిగిపోతుండగా కొందరు చూశారట అప్పటినుంచి ప్రక్కన మరెవ్వరో ఆడది ఉన్నదట అతను మళ్ళీ ఎవ్వరికంటాపడలేదు ఉరాషిమా మీద వెంగపెట్టుకుని అతని తల్లిదండ్రులు కొన్ని నెలలలో చచ్చిపోయారు అతనిమీద జపానుదేశపు కవులు గొప్ప గొప్ప కావ్యాలు అల్లారు నీకీకథే తెలియదా?" అన్నాడు పూజారి

చుట్టూ జనమంతా ఉరాషిమానుచూసి విరగబడి నవ్వుతూ వెళ్లారు అతని కింకా ఆవూళ్లో పని ఏమీవున్నది? అతనొక్కరిగిన ఒక్క ఎట్టలేదు అక్కడ తిరిగి సముద్ర రాజ్యానికి బయల్దేరాడు వెళ్లేముందు తలిదండ్రుల సమాధులనైనా చూద్దామని అతను శ్మశానానికి వెళ్ళాడు ఒక మూలపూర్తిగా పడిపోని 8 సమాధులు కనిపించాయి ఒకదానిమీద తండ్రిపేరు, మరొకదానిమీదతనపేరు చెక్కివున్నాయి ఆ సమాధులమీద పడి ఉరాషిమా ఎంతో దుఃఖించాడు చివరికి కన్నీళ్లు తుడుచుకుని సముద్రానికి బయల్దేరాడు

అతని ఆశ్చర్యాన్ని ఎవరు వర్ణించగలరు? ఇవంతా మాయ కాదు గదా? తాను వెళ్లి నాలుగు ఏళ్లే అయినట్టుంది సముద్రరాజ్యంలో ఒక్క ఏడు లోలోకంలో ఒకవంద ఏళ్లుగా మారింది తాను నాలుగు వందలఏళ్లు ఎల్లా బ్రతకగలిగాడు? తన సంగతి తనే నమ్మలేకపోయాడు

అతడు సముద్రం ఒడ్డుకు వచ్చాడు కారటాలు ఎప్పటిమాదిరిగానే సంతోషంతో దొర్లిపోతున్నాయి కాని ఆ కారటాలు తన్నేదో చెక్కిరిస్తున్నాయి వాటి హోరులో మృత్యుదేవత ఎలుపు వినిపించింది నాలుగువందలఏళ్లు ఏ మనుష్యుడూ బ్రతకనంతకాలం అతను బ్రతికాడు అతని బ్రతుకు చావును కాగలించుకోటానికి తొందర పడుతున్నది అతని బ్రతుకుకూ, చావుకూ మధ్య ఏదో అడ్డం వస్తున్నది ఏమిటా అడ్డం? దాన్ని తీసివెయ్యాలి

అతనిచేతిలో నాగకన్య యిచ్చిన బంగారు బరిణవున్నది అందులో ఏమి ఉన్నదో? తెరవద్దని నాగకన్య చెప్పింది ఆమె ఎంతమంచిది? తన్నెంత ప్రేమించింది? ఆమె దగ్గరికివెళ్లి యీ దుఃఖాన్నంతా మరచిపోవాలి

కాని అతని మనస్సు చనిపోవాలని కోరకున్నది అతను ఆనకోకుండానే బరిణెమూత తెరిచాడు, వెంటనే అందులో నుంచి ఒక తెల్లని పొగలేచి, త్రాచు పాములాగా పొడుగ్గా సాగి అతివేగంగా సముద్ర మధ్యంలోకి వెళ్లి నీటిలో కలిసిపోయింది

అప్పు డతనికి భయంవేసింది తన సౌభాగ్యాన్ని చేతులారా నీటిలో కలిపివేసుకున్నానని ఏడ్చాడు ఇక ఎప్పటికీ తన భాగకన్యవద్దకు వెళ్ళి సుఖించలేనని అనుకున్నాడు ఈ భూమిమీద ఎల్లా ఒంటరిగా జీవించనా అని దుఃఖించాడు

కాని అతడు జీవించవలసిన అవసరం లేకపోయింది ఎందుకంటే మరునిమిషంలోనే అతనివళ్ళు చల్ల బడింది రక్తం గడ కట్టింది పళ్ళుపూడి తాలి పడ్డాయి చేతులు, కాళ్ళు ముఖం ముడతలుపడి, వీక్షట్లు కన్నాయి తుపాను గాలికి పండుటాకు రాలి వణికి వణికి నేలమీద పడిపోయాడు నాలుగు వందల ఏళ్ళు కాసుకు కూర్చున్న మృత్యుదేవత ఆకలిగావున్న సింహం వలె దూకి అతన్ని మ్రింగివేసింది ఉరాషిమా చనిపోయాడు

(ఇంగ్లీషుకథ ననుసరించి)

మహమ్మద్ మస్తాన్ అండ్ సన్స్
వెక్టైల్ బ్రాండ్ జర్దాఫ్యాక్టరీ
141 బజార్ రోడ్ జాంబ్ స్ట్రీట్ నెం 455

దక్షిణ హిందూస్థానమున అరామదాయకమైన
బెంగుళూరు
నుండి
మైసూరుకు
మీ సరుకులు విమానంలో పంపండి లేదా ప్రయాణం చేయండి అని పురాణ ప్రసిద్ధమైన స్థలము
AIR
ఎయిర్‌వేస్ (ఇండియా) లి.
కన్నెమెర అనెక్సు, మద్రాసు
2 మహాత్మాగాంధీ రోడు, బెంగుళూరు

సిప్రా
వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన నురుగు, సుగంధము, ఇందులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును అతి కోమలముగా నుంచును
సుకుమారమైన చర్మమునకు
గూడ హాని చేయదు
BENGAL CHEMICAL
CALCUTTA BOMBAY
ఏజెంట్లు ఎఫ్ దేశాయ్ గాంధీరోడ్,
41, బందర్ వీధి, మద్రాసు

ఎస్ ఎస్. మేరియా L
ఇపుడు హార్బరులో నున్నది
కాకినాడ, విశాఖపట్నం
మీదుగా
కలకత్తాకు
సరకులను తీసుకొనిపోవును, స్థలము కొరకు దిగువ అడ్రెసుకు వ్రాయండి
డి ఎస్ నారాయణ అండ్ కంపెనీ,
కాకినాడ - మద్రాసు - విశాఖపట్నము

ఉబ్బసము
చిత్రకోట ఉబ్బసంబూటి
దీని 7 9 49 తేది పౌర్ణమినాడు తీసుకుంటే ఒకమోతాదుతో ఉబ్బసం పూర్తిగా నయమగును కాబులు యింగ్లీషులోగాని హిందీలోగాని వ్రాయవలెను వివరములకు MAHATMA MAUNIBABA AYURVEDIC ASHRAM Chitrakot Dist (Banda) U P

అన్ని స్విస్ మేడ్, ప్రతిదీ 3 నం పూచీ

హెచ్ క్రో 14/8 సెక డబ్బా 16/-
పెంటర్ పెక డ 18/- బంగారపు కేసు 20 -
7 రాళ్ళు (కొమ్ములోవలె) 36 - రోలుగోలు 40/-
15 రాళ్ళు క్రోం 52/- రోలుగోలు 70/-
రిలయబుల్ వాచ్ కంపెనీ,
పో బా నెం 11423 కలకత్తా

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు
హైచ్చరిక ఆశాస్త్రీయమైన మందులను వాడవద్దు పేరొందినవైద్యిని (గవర్నమెంటు రిజిష్టర్డు) రజి నియోమోని తీసికొనుము నిరపాయమైనది ఇంటంటి పరిస్థితులలోను 4 5 మాసములుగా నిలిచిపోయినను 24 గంటలలో తిరిగిక్రమసావము ప్రారంభమగును గ్యారంటీ యివ్వబడును ఖరీదు రు 3-8-0 వి పి అ 0-14-0 బు - రోధకి వంశాభివృద్ధిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు ఒక మారే కడుపులోనికి తీసికొనవలెను ఆరోగ్యం బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను ప్రజలచేతను పొగడబడినది గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు 5/ శాస్త్రీయము రు 2 8 వి పి అ 14 కాబులు యింగ్లీషులో వ్రాయుడు
KAVIRAJ M BHATTACHARYA (A P) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA
120/1/1 Upper Circular Road Calcutta